మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline


బుధవారం WEDNESDAY 26.2.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 242 ‖ వెల (Price) రూ.6.50

మహా శివరాత్రి

బుధవారం, సూర్యోదయం: 6-36, సూర్యాస్తమయం: 6-22. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి ఉదయం 11-09 వరకు, తదుపరి చతుర్దశి. నక్షత్రం: శ్రవణం సాయంత్రం 5-24 వరకు. వర్జ్యం: రాత్రి 9-06 నుంచి రాత్రి 10-35 వరకు. రాహుకాలం: పగలు 12-29 నుంచి పగలు 1-56 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-05 నుంచి పగలు 12-52 వరకు. అమృతకాలం: ఉదయం 7-28 నుంచి ఉదయం 8-59 వరకు.



# ముట్టుకుంటే కూలుడే!




## ఆఖరి అర కిలోమీటరు అడుగుపెట్టలేని స్థితి
## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో భీతావహ దృశ్యం

- 150 మీటర్ల మేర కూలిపోయిన సొరంగం
- కార్మికులు అక్కడే చిక్కుకున్నారని అంచనా
- టచ్ చేస్తే ఇంకెంత కూలుతదోనని ఆందోళన
- లోపలికి వెళ్లిన కొద్దీ పెరుగుతున్న ఊట నీరు
- పేరుకుపోయిన బురద.. తోడివేత కూడా కష్టమే
- మూడు కిలోమీటర్ల వరకే సెల్‌ఫోన్ సిగ్నల్స్
- సొరంగమంతా చీకటి.. విద్యుత్తు లేక ఆటంకం
- పనిచేయని కన్వేయర్ బెల్ట్, డ్రోన్స్, కెమెరాలు
- కొలిక్కిరాని రెస్క్యూ.. ఆపరేషన్‌పై తర్జనభర్జన

ఎటు చూసినా బురద.. మట్టి.. రాళ్లు.. శిథిలాల గుట్టలు.. ఉబికివస్తున్న ఊటనీరు.. శిథిలాల మధ్య కూరుకుపోయిన టన్నెల్‌బోర్ మిషన్ వెనుకభాగం.. వంగిపోయిన వెంటిలేషన్ ట్యూబ్.. చుట్టూ చిమ్మచీకటి.. పైగా కరెంటు సౌకర్యమూ లేదు.. ఇదీ ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలోని భయానక పరిస్థితి. దాదాపు 150 మీటర్ల మేర టన్నెల్ కూలిందని గుర్తించగా.. ఇప్పుడున్న స్థితిలో అక్కడికి మానవమాత్రులెవరూ అడుగుపెట్టలేని దుర్భర స్థితి నెలకొన్నది. నీళ్లు తోడలేరు.. మట్టి దిబ్బల్ని ముట్టుకోలేరు. శిథిలాలు తొలగించలేరు.. టన్నెల్‌ను ఎక్కడ తాకితే ఎటువైపు నుంచి ఏ ప్రమాదం వస్తుందో, ఉపరితలం ఇంకెంత కూలుతుందో తెలియని స్థితి. దీంతో సహాయ చర్యల్లో ప్రతిష్ఠంభన ఏర్పడింది. › 2


A. టన్నెల్‌లో లోకో ట్రాక్‌తో వెళ్లగలుగుతున్నది ఈ12 కి.మీ. వరకే
B. అందుబాటులో ఉన్న మొత్తం లోకో ట్రాక్ పొడవు 13.5 కి.మీ.
C. అవక్షేపాలు, శిథిలాలతో నిండిన ప్రాంతం
- ★ కుడివైపున 5.5 మీటర్ల ఎత్తులో ఉన్న కన్వేయర్ బెల్ట్ పనిచేయడం లేదు
- ★ టన్నెల్ బోర్ మిషన్ చివరి భాగం తర్వాత డ్రోన్ అందుబాటులో లేదు
- ★ టన్నెల్ లోపల రోబోటిక్ కెమెరాలూ పనిచేయడం లేదు

D. రెస్క్యూ సిబ్బంది చేరుకున్న పాయింట్ (దాదాపు 13.790 కి.మీ.)
- ★ 10.7 కి.మీ. వరకు నీరు లేదు.. అనంతరం 10.95 కి.మీ. వరకు 1.5 అడుగుల ఎత్తు వరకు నీరు చేరిక.. ఆ తర్వాత 11.3 కి.మీ. నుంచి 2-2.5 అడుగులకు నీటిమట్టం



## రేపు ఎస్‌ఎల్‌బీసీకి బీఆర్‌ఎస్ బృందం › 11

- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అడ్డుకోవద్దు
- ఎన్‌డీఎస్‌ఏ ఇప్పుడెందుకు రావడం లేదు?
- మీడియాతో బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు




మంగళవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు వెంకటేశ్వర్లు మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తదితరులు. చిత్రంలో మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, మాజీ మంత్రులు పొన్నాల, లక్ష్మారెడ్డి ఉన్నారు

# కాంగ్రెస్ పతనం ప్రారంభం

- ప్రభుత్వాన్ని జంకు లేకుండా జనం తిడుతున్నరు
- 15 నెలల పాలనలో మూడు భారీ ప్రమాదాలు
- పెద్దవాగు, సుంకిశాల, ఎస్‌ఎల్‌బీసీ దుర్ఘటనలు
- 48 గంటల్లో ఏడుగురు రైతులు చనిపోయినా.. టన్నెల్‌లో 8 మంది చిక్కుకున్నా సీఎంకు పట్టదు
- ఇటు ఎమ్మెల్సీ ప్రచారం.. అటు ఢిల్లీ పయనం
- రోమ్ తగలబడుతుంటే నీరోలా రేవంత్‌రెడ్డి తీరు
- టన్నెల్ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలి
- నీతులు చెప్పే శ్రీహరి రాజీనామా చేసి గెలవాలి
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్
- కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన 700 మంది స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ నాయకులు

### 15 నెలలకే రేవంత్ పాలనపై ప్రజల్లో విరక్తి: కేటీఆర్

- ఇది 'నీరో' సర్కార్!

15 నెలల రేవంత్ పాలనపై ప్రజల్లో విరక్తి ఏర్పడింది. నిర్భయంగా ఇష్టమొచ్చినట్టు తిడుతున్నరు. రేవంత్‌రెడ్డి కనిపిస్తే ప్రజలు కొట్టే పరిస్థితి కనిపిస్తున్నది. 48 గంటల్లోనే రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నా, ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో 8 మంది చిక్కుకొని ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నడు. ఇప్పుడు 36వ సారి ఢిల్లీకి పోయిండు.

\- కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కారు పతనం 15 నెలల్లోపే మొదలైందని, అధికార కాంగ్రెస్ పార్టీని వీడి పెద్దసంఖ్యలో నాయకులు తమ పార్టీలో చేరుతున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. సీఎం సొంత నియోజకవర్గమైన కొడంగల్ నుంచి మొన్న, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం నుంచి ఇవాళ భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరారని తెలిపారు. 48 గంటల్లోనే ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, టన్నెల్‌లో ఎనిమిది మంది 2వ పేజీలో

## 36వ సారి ఢిల్లీకి రేవంత్

- నేడు ప్రధానిని కలవనున్న ముఖ్యమంత్రి
- రాహుల్‌తో మరోసారి భేటీకి యత్నం
- ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై అధిష్ఠానంతో చర్చించే అవకాశం

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 36వ సారి ఢిల్లీ బయల్దేరారు. ఈసారి ఆయన ప్రధాని నరేంద్ర మోదీని కలవనున్నారు. ముఖ్యమంత్రి అడిగిందే ఆలస్యం ప్రధాని ఆయనకు అపాయింట్‌మెంట్ ఇచ్చినట్టు కాంగ్రెస్ శ్రేణుల్లో ఆసక్తికర చర్చ జరుగుతున్నది. ప్రధానితో బుధవారం ఉదయం 11 గంటలకు భేటీ కానున్న సీఎం రేవంత్.. రాష్ట్రంలో నిర్వహించిన కులగణనను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టాలని మోదీని కోరే అవకాశాలు ఉన్నట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. మరోవైపు › 12వ పేజీలో

### మేడిగడ్డ, ఎస్‌ఎల్‌బీసీ ప్రమాదాలు
## కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి



భూమి పొరల భౌతికస్థితి పట్ల కచ్చితమైన అంచనాలు లేకపోవడంవల్లే ప్రాజెక్టుల ప్రమాదాలు జరుగుతుంటాయి. కానీ పరిష్కారం ఆలోచించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం గత సర్కారుపై బురదచల్లడానికే ప్రయత్నిస్తున్నది.

*తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వీ ప్రకాశ్ ప్రత్యేక వ్యాసం వేదిక పేజీలో* › 4



అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్‌కుమార్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ సీఎస్‌కు వినతిపత్రం అందజేస్తున్న శాసనమండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు వివేకానంద, సంజయ్



## సిరిసిల్ల కలెక్టర్ అధికార దుర్వినియోగం

- సందీప్ కుమార్ ఝాను వెంటనే సస్పెండ్ చేయాలి
- కేటీఆర్ ఫొటో పెట్టుకుంటే టీ షాప్ తీసేయిస్తరా?
- నోటీస్ ఇవ్వకుండా మిల్క్‌సెంటర్‌ను మూసేస్తరా?
- కాంగ్రెస్ తొత్తుగా కలెక్టర్.. ప్రతిపక్షంపై కక్ష సాధింపు
- ఉన్నతస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- మండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి డిమాండ్
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి బీఆర్‌ఎస్ ఫిర్యాదు

సిరిసిల్ల కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా కాంగ్రెస్ ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఫొటో ఉన్నదని టీస్టాల్‌ను తీసేయించడమేంది? వేలాదిమంది రైతులకు సంబంధించిన మిల్క్ సెంటర్‌ను ఏకపక్షంగా మూసేయడమేంది? అది అధికార దుర్వినియోగమే!

\- సిరికొండ మధుసూదనాచారి


హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను సస్పెండ్ చేయాలని శాసన మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, సంజయ్‌కుమార్‌తో కలిసి సిరిసిల్ల కలెక్టర్‌పై సీఎస్ శాంతికుమారికి మంగళవారం ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం మధుసూదనాచారి మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా కలెక్టర్ తన విధులను దుర్వినియోగం చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.వెంటనే కలెక్టర్ అధికార దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలని కోరారు. సిరిసిల్లలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అభిమానంతో ఓ వ్యక్తి టీ షాప్‌లో ఆయన ఫొటో పెట్టుకున్నారని తెలిపారు. దీన్ని ఓర్వలేక ఆ వ్యాపారి టీ షాప్‌నకు › 11వ పేజీలో

### ఇప్పటికే రాలిన మట్టిపూలు 435

కాలం కలిసి రాక యువరైతు ఆత్మహత్య

ఖమ్మం జిల్లాలో › 10

అన్నదాత బలవన్మరణం






- సమైక్య పాలనలో...




సమైక్య పాలనలో పంట సీజన్ వచ్చిందంటే చాలు ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కే పరిస్థితి. యూరియా లారీ రాకముందే పరిగెత్తుకెళ్లి బారులు తీరే దృశ్యాలు కనిపించేవి. ఎరువుల కోసం నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు చేయాల్సిన దుస్థితి. తొక్కిసలాట నిత్యకృత్యం. రైతుల వీపుల మీద లాఠీలు విరిగేవి. ఒక్క బస్తా కోసం అన్నదాత నెత్తురోడిన రోజులెన్నో! ఏటా అదే పరిస్థితి ఎదురైనా.. ఉమ్మడి రాష్ట్రంలో ఏ ప్రభుత్వమూ ఏనాడూ దానిని చక్కదిద్దలేదు.

- కేసీఆర్ హయాంలో..



సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎరువుల గోస తీర్చడంపై కేసీఆర్ దృష్టి సారించారు. ఒక రైతుగా ఆయనకు ఆ సమస్య తీవ్రత తెలుసు. సీజన్‌కు ముందే కేంద్రం నుంచి ఎరువులు తీసుకునే దిశగా చర్యలు చేపట్టేవారు. నిత్యం సమీక్షించేవారు. కొన్నిసార్లు అధికారులను ప్రత్యేకంగా ఢిల్లీకి పంపించేవారు. దీంతో యాసంగికి అవసరమైన యూరియా అక్టోబర్ నాటికే రాష్ట్రానికి చేరేది. తర్వాత సాఫీగా రైతుల వరకు పంపిణీ సాగేది.

- కాంగ్రెస్ ఏలుబడిలో..



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎరువుల గోస మళ్లీ మొదలైంది. పల్లెల్లో మళ్లీ పాతరోజులు దర్శనమిస్తున్నాయి. యూరియా కోసం ఎక్కడ చూసినా బారులు తీరిన రైతులే కనిపిస్తున్నారు. గంటల తరబడి నిలబడే ఓపిక లేక క్యూలైన్లలో చెప్పులు, పాస్‌బుక్కులు పెడుతున్నారు. నిన్నటిదాకా సాఫీగా సాగిన ఎరువుల పంపిణీ.. నిర్వహణావైఫల్యం, ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడంతో ఏడాదిలోనే మళ్లీ మొదటికొచ్చింది.

# నాడు ఎటుచూసినా ఎరువు.. నేడు ఏడాదంతా కరువు

- కేసీఆర్ వ్యూహంతో రైతులకు తప్పిన ఎరువుల తిప్పలు
- ముందుగానే ప్రణాళిక.. సీజన్‌కు ముందే సర్వం సిద్ధం › 10
- కాంగ్రెస్ పాలనలో తారుమారు.. మళ్లీ యూరియా గోస
- 8 లక్షల టన్నులు సరఫరా చేయలేక సర్కారు ఆపసోపాలు
- నేడు క్యూలైన్లు, మళ్లీ టోకెన్లు, రోజుల తరబడి పడిగాపులు

### క్యూలైన్లో చెప్పులు పెట్టిస్తున్నరట!



రాష్ట్రంలో యూరియా కొరతే లేదట! › 10

మంత్రి తుమ్మల వివాదాస్పద వ్యాఖ్యలు

80 వేల టన్నుల కోసం కేంద్రానికి వినతి

## అప్పుకట్టి బైక్ తీస్కపో!

- రుణం కట్టలేదని గుంజుకెళ్లిన పీఏసీఎస్ సిబ్బంది
- కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని రైతు ఆవేదన
- రంగారెడ్డి జిల్లా గడ్డమల్లయ్యగూడలో ఘటన › 10
- ఇప్పటికే ఫార్మాసిటీ కోసం భూమి అప్పగింత

## 14 నెలల్లో 22 మంది పోలీసుల బలవన్మరణం

- ఉద్యోగ ఒత్తిళ్లకు తోడు వ్యక్తిగత సమస్యలు కారణం
- మనోధైర్యం నింపలేకపోతున్న పోలీసు విభాగం › 12

## వద్దన్నా ముందుకే!

- గ్రీన్‌ఫీల్డ్ హైవేకు రూ.4,030 కోట్లతో హెచ్‌ఎండీఏ టెండర్లు
- భూములిచ్చేది లేదని రైతులు చెప్పినా ప్రభుత్వం బేఖాతరు
- అడుగడుగునా అడ్డుకున్నా పట్టించుకోని కాంగ్రెస్ సర్కారు
- పోలీసు బందోబస్తు నడుమ సర్వే పూర్తి.. తాజాగా టెండర్లు
- రతన్ టాటా గ్రీన్ ఫీల్డ్ హైవేగా నామకరణం › 11